సర్వం సిద్ధం

సామూహిక నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- మినీట్యాంక్ వద్ద కొనసాగుతున్న విగ్రహాల నిమజ్జనం
- ఇప్పటి వరకు నిమజ్జనం చేసిన విగ్రహాలు 3,504
- చివరి రోజు వరకు అందుబాటులో ఉండనున్న 8 క్రేన్లు





తమ వినాయకుడి నిమజ్జనాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్న మహిళలు

చైతన్యపురి: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్ వద్ద నిమజ్జన కార్యక్రమాలు సందడిగా జరుగుతున్నాయి. ఆయా ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేశారు. కట్ట మొత్తం భారీ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిమజ్జనం సందర్భంగా వచ్చిన ప్రతి ఇతర సామగ్రిని ఎప్పటికప్పుడు ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు. మెట్రో వాటర్ బోర్డు ఆధ్వర్యంలో తాగునీటి కౌంటర్లు ఏర్పాటు చేశారు. తాత్కాలిక టాయిలెట్స్ అందుబాటులో ఉంచారు.

వన్ ఎన్ట్రీ.. వన్ ఎగ్జిట్ విధానం అమలు

◆ గురువారం సాయంత్రం వరకు సుమారు 3,504 విగ్రహాలు (మూడు అడుగుల పైన) నిమజ్జనం అయినట్లు సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. అలాగే బేబీపాండ్‌లో 390 నిమజ్జనం అయ్యాయన్నారు. చివరి రోజు శనివారం నిమజ్జనానికి తరలివచ్చే వాహనాలు వన్ ఎన్ట్రీ.. వన్ ఎగ్జిట్ విధానం అమలు చేస్తున్నామని అన్నారు.

80 ప్రత్యేక సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

◆ ప్రత్యేక బలగాలతో రాచకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చయటమే కాక వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. 80 ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తున్నారు. శనివారం చివరి రోజు మినీ ట్యాంక్‌బండ్ పరిసర కాలనీల నుంచి భారీగా గణనాథుడి విగ్రహాలు నిమజ్జనానికి తరలి వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు తెలిపారు.

మినీ ట్యాంక్‌బండ్, బేబిపాండ్‌లలో నిమజ్జనం అయిన విగ్రహాల వివరాలు

తేదీ		మినీ ట్యాంక్‌బండ్	బేబిపాండ్
ఆగస్ట్	27	35	-
ఆగస్ట్	28	50	-
ఆగస్ట్	29	85	26
ఆగస్ట్	30	258	98
ఆగస్ట్	31	1137	113
సెప్టెంబర్	1	463	53
సెప్టెంబర్	2	183	24
సెప్టెంబర్	3	268	31
సెప్టెంబర్	4	1025	44
సెప్టెంబర్ (5 గంటల వరకు)	5	30	10

శివప్రసాద్‌ను ఘనంగా సన్మానిస్తున్న కృష్ణారెడ్డితో పాఠశాల నిర్వాహకులు



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





చంపాపేట: నిబద్ధత, నిస్వార్థత, విధినిర్వహణలో చిత్త శుద్ధితో చేసే సేవలతోనే ఉద్యోగికి సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుదని విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయుడు లెక్కల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాఠశాల నిర్వాహకులు ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయుడు కె శివప్రసాద్, విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఆంజినేయులకు అవార్డు, ప్రశంసాపత్రాలను కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను కట్టిపడేశాయి. అదేవిధంగా మలక్‌పేట, ఎల్‌బీనగర్ నియోజకవర్గాల్లో ఘనంగా టీచర్స్ డే జరిగింది.



నారాయణ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

మండప నిర్వాహకులకు లారీల కేటాయింపు

నాగోలు: నగరంలో శనివారం జరిగే సామూహిక నిమజ్జనానికి వెళ్లే లారీలను శుక్రవారం నాగోలు ఆర్‌టీఓ అధికారులు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కలిసి గణేష్ మండప నిర్వాహకులకు లారీలను అందజేశారు. ఉదయం నుండి నాగోలు ఆర్‌టీఓ అమర్నాథ్, ఆర్‌టీఏ సభ్యులు సురేష్ లాల్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతుల శశిధర్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌లు పాల్గొన్నారు. శుభ్రాకరం నాగోలు ఆర్‌టీఓ కార్యాలయం నుంచి గణేష్ మండప నిర్వాహకులకు మీనీ లారీలు, టస్కర్లు, ఇతర వాహనలను అందజేశారు.

వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

చాదర్‌ఘాట్: కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు ఆర్టీసీ బస్సులలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుడు అందె రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ కార్యాలయంలో మాట్లాడుతూ వికలాంగులకు కేటాయించిన సీట్లు వారికే కేటాయించే విధంగా కండక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీలో వికలాంగులకు అనుకూలమైన నాలుగు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారము అన్ని బస్‌స్టేషన్‌లలో వికలాంగులకు అనుకూలంగా వసతులు మార్చాలని అన్నారు.

బీసీ న్యాయవాద సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీధర్



ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న శ్రీధర్

రంగారెడ్డి కోర్టులు: తెలంగాణ బీసీ న్యాయవాద సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా న్యాయవాది శ్రీధర్ దూకుంట్లని నియమిస్తూ శుక్రవారం నాడు రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారని శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపాడు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ, న్యాయవాదుల సంక్షేమం కోసం నిరంతరం కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నాడు. సమావేశంలో సదానందం, భరత్, మల్లేశ్, ప్రవీణ్, రణిత,కీర్తి మరియు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

నేడు ప్రసాద పంపిణీ

వనస్థలిపురం: గణేష్ నిమజ్జనం సందర్భంగా వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం వనస్థలిపురం గణేష్ దేవాలయం చౌరస్తాలో మహా ప్రసాద వితరణను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్ కుమార్, నంబూరి శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్, భాస్కర్, సాయిమోహన్, శ్రీరంగం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వేదిక వద్ద సంగీత కచేరి, జానపద గేయాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

బోన్ మ్యారో మార్పిడి కేంద్రంగా హైదరాబాద్

సాక్షి, సిటీబ్యూరో: బోన్ మ్యారో కేంద్రంగా హైదరాబాద్ అవతరిస్తోందని కిమ్స్ వైద్యుడు తోట నరేంద్రకుమార్ తెలిపారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రారంభించి పదేళ్లు అయింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు బోన్ మ్యారో మార్పిడికి రాయవెల్లూరులోని సీఎంసీ, ముంబైలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. హైదరాబాద్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. వైద్య రంగంలో ప్రపంచంతో పోటీ పడుతున్నామని తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (బీఎంటీ) విషయంలో కిమ్స్ ఆస్పత్రి గణనీయమైన లక్ష్యాలను ఛేదించిందన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమించామని తెలిపారు. గడిచిన పదేళ్లలో 150 మందికిపైగా బీఎంటీ చికిత్సలు అందించామని వివరించారు. సికిల్ సెల్ ఎనీమియా, థలసేమియా, ఎప్లాస్టిక్ ఎనీమియా వంటి కేసుల్లో అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. ఒక్క భారత దేశానికే కాకుండా ఆఫ్రికన్, గల్ఫ్ దేశాల బాధితులకు చికిత్సలందించామన్నారు. అనంతరం బీఎంఆర్ చికిత్స చేయించుకున్న బాధితులు, మూలకణాలను అందించిన దాతలను సత్కరించారు. కిమ్స్ ఎండీ భాస్కరరావు పాల్గొన్నారు.



వెలగని స్ట్రీట్ లైట్లు

పట్టించుకోని అధికారులు

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్ సలీంనగర్ కాలనీలో స్ట్రీట్‌లైట్లు వెలగడం లేదు. సలీంనగర్ కాలనీ గణేష్ టెంపుల్ వెనుక లైన్‌లో సమస్య తలెత్తి నెలలు గడుస్తున్న పట్టించుకునే వారే లేరు. చీకటి పడిదంటే బయటికి వెళ్లడానికి కాలనీవాసులు జంకుతున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా స్ట్రీట్ లైట్ల సమస్యకు పరిష్కార మార్గం లేకుండా పోయింది. స్ట్రీట్ లైట్లు కనపకుండా చెట్ల కొమ్మలు అల్లుకుపోయాయి. దీంతో కాలనీలో 3,4 లైట్లు వెలగడం లేదని కాలనీవాసి గొట్టిపర్తి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలు మార్లు స్ట్రీట్‌లైట్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో అంతర్గతంగా ఉన్న స్ట్రీట్‌లైట్ల సమస్యపై అధికారులు దృష్టి కేంద్రీకరించాలని, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



సలీంనగర్‌లో స్ట్రీట్ చుట్టూ అల్లుకుపోయిన చెట్ల కొమ్మలు

ఓయూకు రూ.20 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ బకాయిలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థులకు ఐదేళ్లుగా స్కాలర్‌షిప్ నిధులు విడుదలకావడం లేదు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు మంజూరు కావాల్సినవి రూ.20 కోట్ల స్కాలర్‌షిప్‌లు నిధులు పెండింగ్ ఉన్నాయి. ఓయూలో ఇటీవల జరిగిన కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరైనా పెండింగ్ నిధుల ప్రస్తావన రాకపోవడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఓయూ అంతర్గత నిధులు తగ్గడంతో భవిష్యత్‌లో హాస్టల్ మెస్‌ల నిర్వహణ, ఉద్యోగుల వేతనాలు, పెంచన్లకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని సిబ్బంది పేర్కొన్నారు.

కార్మికులకు చెత్త రిక్షాల పంపిణీ



కమలానగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు చెత్త రిక్షాలను అందజేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: గృహస్తులు చెత్తను రోడ్లు, ఖాళీ స్థలాలలో పారవేయకుండా తమ ఇంటివద్దకు వచ్చే చెత్త రిక్షాలలో మాత్రమే వేయాలని, స్వచ్ఛతలో అందరూ భాగస్వాములు కావాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు చెత్త రిక్షాలను ఆయన పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు చెత్తను సేకరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను కాల్చవద్దని ఆయన సూచించారు.

కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. జవాన్లు రామచందర్, రాజు, సూపర్‌వైజర్లు నాగేష్, శ్రవణ్, రాజ్‌కుమార్, నాయకులు అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సింగిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం



సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి విగ్రహానికి నివాళ్లు అర్పించిన స్వర్ణలతారెడ్డి

సైదాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్‌లీడర్, దివంగత నాయకుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి అన్నారు. శుక్రవారం సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న సింగిరెడ్డి శ్రీనివాస రెడ్డి విగ్రహం వద్ద ఆయన 62వ జయంతి వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి నాయకులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అందరికీ మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా స్వర్ణలతారెడ్డి మాట్లాడుతూ, కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందరికీ సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, రవిశంకర్, సునీల్‌రెడ్డి, సంగీతారెడ్డి, పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సెంట్రల్‌బ్యాంక్ కాలనీలో లడ్డూ దక్కించుకున్న అనిల్‌రెడ్డి



యూవేరా హైట్స్ హైరైజ్ అపార్ట్‌మెంట్‌లో ఉత్సవ కమిటీ సభ్యులు



డిఫెన్స్‌కాలనీలో... కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, కాలనీ ప్రతినిధి సుధీర్‌రెడ్డి



పసిమాములలోని గాయత్రిహిల్స్‌లో..



గణపతి బప్పా మోరియా

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణేష్ మండపాల వద్ద విశేష పూజలు నిర్వహించి విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు. దీంతో కాలనీలు, బస్తీలు ఊరేగింపులతో సందడి వాతావరణం నెలకొంది.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ బృందం

మూషిక వాహనం..



సాయిలాల్‌తోటలో లడ్డూప్రసాదాన్ని రూ.60వేలకు దక్కించుకున్న బీఎన్ రాజు



దిల్‌సుఖ్‌నగర్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మండపంలో..



మారుతి మందిర్‌లో..

వాసవీకాలనీలో జరిగిన పూజలో చిలుక నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు



వెంకటేశ్వర కాలనీ రోడ్ నంబర్-7లోని గణపతి మండపం వద్ద నిర్వహించిన హోమం



మూసారంబాగ్‌లో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి





రెడ్డిబస్తీలో మండపంలో పూజల్లో సునీల్‌రెడ్డి



సైదాబాద్ త్రివేణీనగర్‌కాలనీ మండపంలో మహిళల ప్రత్యేక పూజలు



లక్ష్మీనగర్‌కాలనీ మండప పూజలో..



జైపురికాలనీ భాగ్య ఎన్‌క్లేవ్‌లో గణపతి ఉత్సవాల్లో ..



సరస్వతినగర్‌లో విజేతలకు బహుమతులు..



రెడ్ వాటర్‌ట్యాంక్ వద్ద పూజలో మధుయాష్కీగౌడ్



వనస్థలిపురంలో.. జిట్టా రాజశేఖర్‌రెడ్డి

మోదక ప్రియం!



నాగోలులో రూ.3.25లక్షలకు లడ్డూప్రసాదాన్ని దక్కించుకున్న అష్మద్



రూ. 2.41లక్షలకు లడ్డూప్రసాదాన్ని దక్కించుకున్న ఉదయ్‌మోహన్‌రెడ్డి దంపతులు



సాహెబ్‌నగర్‌లో రూ.56వేలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న రాజేందర్‌రావు దంపతులు



స్నేహపురికాలనీలో రూ.1.50లక్షలకు దక్కించుకున్న మేక రామిరెడ్డి